# హంటర్ రోడ్‌లో ఒంటరిగా...

బడుగు భాస్కర్ జోగేష్



**కవిత:** హంటర్ రోడ్‌లో ఒంటరిగా...

**రచన:** బడుగు భాస్కర్ జోగేష్

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: ఫిబ్రవరి 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=1574

©Author.

**What can you do with this document?**
Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use
**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# హంటర్ రోడ్‌లో ఒంటరిగా...

చీకటి కాటుక పూసిన
నింగి నేత్రపు
నిరంతరాయ నిరీక్షణ

నడిరేయి నల్లని రహదారిపై
నల్లగ మెరిసే మాయాముద్రలు

నిదరోయే నల్లతుమ్మ చెట్టు
చెంతకు చేరి
నిను మరి మరి
మేల్కొల్పుకునే నీ నేను

గగనం శిరసును మెరిసే
తారకల తన్మయ కాంతుల్లో

అలనాటి నీ అడుగుల సవ్వడికై
ఆరాధనాధారిత అన్వేషణలు

నీవు నడిచిన మార్గాన నిలిచి
నిను తలపోస్తోన్న సమయాలు

నీవెన్నడో పయనించి పరిచిన
నీ మృదు పాద ముద్రలు
ప్రోదిచేసుకు పొదువు కోవాలన్న
ఆరాట ఆరోహణా గరిష్టతలు



నీవు నడయాడిన నడకలపై

నా కనుల కాళ్లెంత

కలియ తిరిగినా కానరావు

తెగిపడే మానస తంత్రుల

అనుదిన విలాప శృతులు

నీకెన్నటికీ వినిపించవు

నా హృదయాంతరంగములో

విస్తరిస్తోన్న రహదారిలోకి

నీవెన్నటికీ రాలేవు

నీకై వాడిపోని

కాలాతీత వీక్షణతో

నీవొదిలి వెళ్లిన దారి దరిన

నీ దరి చేరలేని నేను

ఒంటరిగా…

ఒంటరిగా…


బడుగు భాస్కర్ జోగేష్

సెల్: 98666 02325



For Latest Telugu Books - Visit now:

Kinige.com